# చందమామరావే... జాబిల్లిరావే...

ప్రమూరి సత్యవతీదేవి

తెల్లవారితే బాలసారె.

ఇల్లంతా సందడిగా ఉంది

డాబామీద కుర్చీలో కూర్చొని క్రింద సందడి నంతా చూస్తూ ఆలోచనలో మునిగివున్న భరద్వాజ గార్కి పక్క ఇంటివారబ్బాయి వీధి వరండాలో కూర్చొని చదువుతూన్న పద్యం వినిపిస్తోంది.

"చందమామలోన గందున్న మాత్రాన
కాంతికేమి కొరతగలిగియుండె
..............."

నిజమే-కాంతికేమి కొరతరానంత వరకూ ఆ జాబిల్లిలో మచ్చవుంటే మాత్రమేం?

మనుమరాలికి బాలసారె అన్నప్పటి నుండీ భరద్వాజగారి మనసు మనసులో లేదు- ఏవేవో ఆలోచనలు - ఎన్నెన్నో జ్ఞాపకాలు- ఒకమారు పశ్చాత్తాపంతో మనసు బరువెక్కుతుంది. ఆ వెంటనే పూరడింపుతో తేలిక పడుతుంది.

మనసులో అణచుకోలేని ఆవేదన. ఎవరితో చెప్పుకోగలడు?

గౌతమ్‌తో చెప్పాలని నోటిదాకా వచ్చింది కానీ ఈ కాలపు పిల్లలు దాన్ని హాస్యంగా తీసుకుంటే తను భరించలేడు-అభిమానం, గౌరవం మనసు పొరల్లోంచి రావాలి. పెద్దరికం కూడా ఒకరిస్తేనే బాగుంటుంది. అందుకే తను ఏమీ మాట్లాడలేదు

"నాన్నా భోజనానికి రావూ" సమీర వచ్చి పిల్చింది. సమీర కన్నీ తల్లిపోలికలే వచ్చాయి. రంగు, శరీరత్వమే కాదు సున్నితమైన వాళ్ళమ్మ గుణగణాలు కూడా! చిన్నతనంలో తను కావాలన్న ఏ వస్తువు లేకపోయినా అలిగి, మారాం చేసి అన్నం మానేసేది! 'తల్లీ అన్నానికి రావూ' అని పిల్చి బతిమాలితే ఇట్టేపోయేది అలకంతా- తన దగ్గర అంత చేరిక! గౌతమ్ ఎప్పుడూ తల్లి వెనుకే తిరిగేవాడు. అమ్మకూచి అని వెక్కిరించి అల్లరిచేసేది సమీర. అటువంటి చిలిపి పిల్ల ఇప్పుడు పెళ్ళయి అత్తారింటికి పోగానే ఆరిందాలా పరాయిదానిలా అయిపోయింది.

దీర్ఘంగా నిట్టూర్చారు భరద్వాజగారు.

"ఏమిటాలోచిస్తున్నావ్ నాన్నా" అంటూ తువ్వాలందించింది సమీర

అటుకొడుకు. ఇటు కూతురు. అల్లుడు. బంధువులూ మధ్యలో తను భోజనం చేస్తున్నంతసేపూ మౌనంగానే వున్నాడు తను

"మావగారేదో దీర్ఘాలోచనలో వున్నారు" అంటూ ఏదో చలోక్తి విసరబోయిన అల్లుడు కూడా ఆయనలోని సీరియస్‌నెస్‌ని చూసి వూరుకున్నాడు

"వంట బాగాలేదాండీ మామయ్యగారూ" అడిగింది హారిక.

"లేదమ్మా కాస్త ఒంట్లో నలతగా ఉందీ రోజు" అన్నారు.

"పోనీ డాక్టర్‌కి ఫోను చేసేదా నాన్నా" గౌతమ్ ఆత్రంగా అడిగేడు.

"అక్కర్లేదురా" అని సంభాషణ మరోవైపు మరలించేరు.

తనంటే అందరికీ అభిమానమే-పిల్లలు పెద్ద వాళ్ళయ్యాక తల్లిదండ్రులను చూడరంటారంతా- కానీ తన విషయంలో మాత్రం అలా కాలేదు. తనని అపురూపంగా చూసుకుంటాడు గౌతమ్. కోడలు హారిక కూడా అభిమానంగా ఉంటుంది. అల్లుడూ మంచివాడే-అందుకే కూతురిల్లు కూడా కొడుకింటి లాగే వుంటుంది తనకు. అయినా తను వంటరివాడననే బాధ తొస్తుంది అప్పుడప్పుడు. తనలోని సగభాగాన్ని కాలం మింగేసినప్పట్నించి-

భోజనం అయిందనిపించి తిరిగి యథాస్థానాని కొచ్చి కూర్చున్నారు భరద్వాజగారు వెన్నెల మసగ్గా వుంది. ఆకాశంలో అక్కడక్కడా తెల్ల మేఘాలు గాలికూడా చల్లగా వీస్తోంది. అక్కణ్ణించి చూస్తే ఊరంతా దీపాలతో మిణుక్కులా పోగులా వుంటుంది రోజూ అదే కాలక్షేపం!

రెండేళ్ళ క్రిందటే డాబామీద రెండు గదులేయించాడు గౌతమ్. ఒకటి అచ్చంగా తనకి కేటాయించాడు రెండోది పుస్తకాలతో, పూర్వకాలపు సామానుతో ఉందిప్పుడు.

"మీమీదో పెద్ద బాధ్యత నుంచబోతున్నాం మామయ్యగారూ" అంటూ వచ్చింది హారిక. ఆ వెనుకే గౌతమ్ కూడా వచ్చాడు.

"ఏవిటమ్మా అది?"

"ఏంలేదూ, మీ మనుమరాలికి పేరు మీరే పెట్టాలి"

"నేనా?" అని ఆశ్చర్యపోయి. "నా ఎంపిక మీకు నచ్చుతుందో లేదోనమ్మా! మీరే యేదో..."

మధ్యలోనే గౌతమ్ కలుగజేసుకున్నాడు. "అలా అనకండి నాన్నా! మీరు నిర్ణయించిన పేరే పెట్టాలనుకున్నాం. కొత్త పేరదైనా పెట్టా లనుకున్నాంగాని, మా యిద్దరికీ నచ్చిన పేరు ఒక్కటీ ఎంచలేకపోతున్నాము. చూడండి యివిగో!" అంటూ ఓ కాగితాన్ని ఆయన చేతికి అందించాడు.

దీప, పరిమళ, రమ్య, స్వర్ణ, సౌందర్య, పావని, మైథిలి...సుమారొక పాతిక పేర్లు వృత్తాకారంలో అందంగా రాసివున్నాయి దేనికి

**ఆ ఫొటోను చాలామార్లే చూశాడు. ఎందుకో పారేయ బుద్ధి కాలేదు. రెండు ముక్కల్ని కలిపి ఒక కాగితం మీద అంటించాడు. ఫొటో మనిషి రూపాన్నే కాదు అనాటి జ్ఞాపకాలను కూడా భద్రపరుస్తుంది కాబోలు!**



ప్రాధాన్యత ఇవ్వకుండా దేన్నీ విస్మరించకుండా వుండేందుకే అలా రాసినట్లుంది

"ఇంతవరకూ మీ ముందు విషయం తేకపోవడం మాదే పొరపాటు" అంది హారిక.

"వీటిల్లో చాలా మంచి పేర్లే గదమ్మా!"

"కావని. కాదు మీరైతే చక్కని పేరు పెట్టగలరని"

"ఇందులో రాజీ పసక్తి లేదు నాన్నగారూ. మీ యిష్టం. లేదా మరో మూడు నెలలు పోయాకే పేరు పెడదాం" అన్నాడు గౌతమ్.

భరద్వాజగారి కళ్ళలో ఆనందం కదలాడింది.

"సరే! మీరడిగితే కాదంటానా? మీ పనులు పూర్తి చేసుకుని రండి. ఈలోగా ఆలోచిస్తా" అన్నారు

కొడుకూ కోడలూ వెళ్ళేక తిరిగి ఆలోచనలో పడ్డారాయన. తనా పేరు సూచించకుండా వుండ లేదు

'చందమామ రావే జాబిల్లి రావే! ఎక్కడో చిరపరిచితమైన గొంతు గుండె లోతుల్ని తడుముతూ—తియ్యగా మెత్తగా జన్మాంతరాల జ్ఞాపకాల్లా తనని కమ్ముకుంటూ—

మరో గంటలో మేడపైకి వచ్చారు గౌతమ్ హారిక.

"నేనుకూడా వినొచ్చా మీ మనమరాలి పేరు?" అంటూ వారివెనుకే వచ్చింది సమీర.

"రామ్మా" అంటూ ఆమెవంక చూశారు భరద్వాజగారు

అసలా పేరు సమీరకు పెట్టాల్సింది. ఆనాడే

కింతా తనలో ఆరాటం, అభిమానం పొంగులెత్త లేదు. మానవత్వం, వివేకం వికసించలేదు.

చుట్టూ మంచాలు వాల్చుకుని కూర్చున్నారు ముగ్గురూ

"శిశువుకి నేనే మొదట మీకో పేరుని సూచించాలనుకున్నాను. మీ అంతట మీరే అడగటం నాకు చాలా ఆనందం కలిగించింది. నేనేం పేరు చెప్తానో అని ఆత్రుతగా వుందికదూ మీకు నేనెంతగానో అభిమానించి, ఎన్నేళ్ళో ద్వేషించి, ఆ తర్వాత దుఃఖించి, తపించిపోయిన ఆ పేరేంటో తెల్సా?" అని ఒక్క క్షణం ఆగి, వాళ్ళ ముగ్గురి కళ్ళలోకి చూసి అన్నారు, "యశోధర" అని

"యశోధరనే పేరు బుద్ధ భగవానుడి భార్య పేరుకదూ మామయ్యగారూ! చక్కని పేరు. త్యాగమూ వ్యక్తిత్వమూ కలబోసిన జీవితం ఆమెది" అంది హారిక ఆనందంతో.

"అవునమ్మా! కానీ నే చెప్పేది అనాటి యశోధర కాదు నాకు తెలిసిన యశోధర..." అని సమీర వంక చూసి—

"యశోధరంటే ఎవరో నీకు తెల్సా సమీరా?" అని అడిగేరు.

తెలీదన్నట్లు తలూపింది సమీర.

"నీకయ్యా గౌతమ్?"

"తెలీదు నాన్నగారూ" అన్నాడతడూ సాలోచనగానే!

"యశోధరంటే ఓ సంగీత సరస్వతి, ఓ ప్రేమ మూర్తి! తన జీవితంలో జరిగిన పొరపాటును, అన్యాయాన్ని తెలుసుకుని అవమానంతో రాజీ పడలేక, తనకు తానుగా నిలబడి, సంగీత కళకే జీవితం అంకితం చేసుకొని. హాలాహలంలోంచి అమృతాన్ని చవిచూచిన చిత్తశుద్ధిగల స్త్రీ ఆమె—

"ఆమె ఎవరో కాదు మా అమ్మ!"

ఒక్క క్షణం ఎవ్వరూ మాట్లాడలేదు

ముగ్గురి ముఖాలలోనూ ఆశ్చర్యం!

"అవును—ఆశ్చర్యంగానే వుంటుంది మీకు! నా తల్లి పేరూ, ఆమె చరిత్రా తెలీనీకుండానే మిమ్మల్ని పెంచాను. ఆ ఘనత నాదేనమ్మా సమీరా!" భరద్వాజగారి గొంతు బొంగురు పోయింది.

సృష్టిలో ప్రతి ప్రాణి యీ భూమ్మీదకు రాగానే ఎలుగెత్తిపిలిచి ఎనలేని ప్రేమామృతాన్ని అందుకునే అమృతభరితమైన పేరుని ద్వేషించి, తానెన్నాళ్ళో వెర్రివాడిగా గడిపానే అనే ఆర్తి ఆయన గొంతులో ధ్వనించింది

"తెల్సుకోకపోవటం మా పొరపాటుకూడా నాన్నగారూ" అన్నాడు గౌతమ్.

"ఎందరి చరిత్రలో చదువుతాం ఇంకెందరి పాత్రలనో పరిశీలించి విమర్శించి గుణగణాలను బేరీజువేస్తాం—కాని మన కుటుంబంలోని వ్యక్తులనే మనం తెల్సుకోకపోవడం నిర్లక్ష్యమే అవుతుంది— మీకభ్యంతరంలేకపోతే ఆమె గురించి చెప్పండి నాన్నగారూ"

ఆశ్చర్యంగా గౌతమ్‌వంక చూశారు భరద్వాజ గారు. అతని ఆలోచనల్లోని పరిపక్వత ఆ వయసులో తనకు లేదు. 'అందుకే' జీవితకాలం వేదనని అనుభవించాల్సి వచ్చింది.

గౌతమ్‌వంక తిరిగి "అభ్యంతరం వుండికాదు మాకిన్నాళ్ళు చెప్పంది. మీ ఆలోచనలు ఎలా వుంటాయో అని—యిన్నాళ్ళ నా వేదనకి అప హేళన జరగకూడదనే చూడూ—నాకు తోచిన పేరు నా మనసుకి నచ్చిన పేరూ చెప్పేను ఆపై మీ ఇష్టం—ఇందులో బలవంతంలేదు అన్నా రాయన విషయాన్ని తేలిగ్గాచేస్తూ.

ఒక్క క్షణమాగి "ఆ పేరే పెడదాం నాన్నగారూ మరోఆలోచనే వొద్దు" అన్నాడు గౌతమ్.

"మీ నిర్ణయమేదైనా మాకు యిష్టమే" అంది హారిక.

"సరే వినండి మనం కొన్ని సంవత్సరాలు వెనక్కి వెళ్ళి అక్కణ్ణించి మొదలెడదాం అంటూ కథ మొదలుపెట్టి పూర్తిచేసేసరికి అర్ధరాత్రి దాటింది...

పక్కమీద పడుకున్నా కంటికి నిద్రరావటం లేదు భరద్వాజగార్కి మెదడునిండా ఆలోచనలు కళ్ళముందు గతకాలపు సంఘటనల జ్ఞాపకాలు—

ఆరోజు... అప్పుడు తనకు ఏడేళ్ళుంటాయేమో

ఎప్పుడూ దయాన్నే లేపి ముఖం కడిగించి, స్నానంచేయించి పాలుపట్టే అమ్మ ఆరోజు లేప లేదు—

ఎర్రగా ఎండ కళ్ళలోకి పడితే లేచాడు అప్పటికి తొమ్మిదయివుంటుంది. ఇల్లంతా వెదికినా అమ్మ కన్పించలేదు—ఊర్నించి ఎప్పుడొచ్చారో మరి నాన్నగారుమాత్రం ముందుగదిలో వాలు కుర్చీలో కూర్చుని ఏదో ఆలోచిస్తున్నారు—ఆయనంటే అప్పటికి చనువు, చేరిక పెద్దగాలేవు. ఆయన ఇంట్లోవుండేదే తక్కువ! వొక్కోసారి వారాలైనదాకా కనిపించేవారుకాదు

కాస్సేపాగి భయంభయంగా అడిగేడు తను.

"అమ్మేది నాన్నా" అని—ఆ ప్రశ్నకు ఆయన తనవైపు చూసిన చూపు మర్చిపోలేదు




## ఆడపా....దడపా

వాతావరణ కేంద్రంలో టైపిస్టుఉద్యోగానికి ఓ అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చింది

"సుమారు నిముషానికి యాభై అయిదు మాటలు టైప్ చేయగలను. అడపాదడపా అరవై అరవై అయిదు మాటలు టైప్ చేయడానికి కూడా అవకాశం ఉంది. అదంతా... ఆ రోజు వాతావరణం మీద ఆధారపడి ఉంటుంది" అంటూ బయోడాటాలో రాసిన కవిత ఆ పోస్టుకు సెలక్ట్ అయింది

-జూపిటర (హైద్రాబాద్)

నవి/ —జయబాబు





## కళ్ళు మూసుకొని....

"గాయకరావు సంగీత కచేరీ ఇస్తునపుడు కళ్ళు మూసుకొనే ఎందుకు ఉంటాడు?" అడిగాడు, అరుణ్, వరుణ్ ని

"అతడు చాలా సున్నిత హృదయుడు. తన కచేరీ వింటూ బాధపడేవారిని చూడలేడు. అందువల్లే కళ్ళు మూసుకొని..." బదులిచ్చాడు వరుణ్.

-జూపిటర్ (హైద్రాబాద్)

"మీ అమ్మ చచ్చిపోయిందిరా భరతూ ఆమె గురించి ఎప్పుడూ ఎక్కువ మర్చిపో" అన్నారు తనకేం అర్థంకాలేదు-చచ్చిపోవడమంటే యేమిటో క్రితంరోజు రాత్రివరకూవున్న అమ్మ ఉదయానికే ఎందుకు లేకుండాపోయిందో తండ్రి కళ్ళలో ఆ కోపం ఎందుకో అర్థంకాలేదువి

ఎంతసేపు ఏడ్చాడో ఎవ్వరూ పట్టించుకోలేదు తర్వాత పనిచేసే రత్తమ్మవచ్చి ఏవేవో కబుర్లు చెప్పింది-అమ్మవుంటే అట్లా ఏడ్పనిచ్చేదా? తన పిచ్చిగానీ అమ్మేవుంటే యీ ఏడ్పు ఎందుకూ?

మరో రెండురోజులకి కాబోలు అత్తయ్య వచ్చింది రోజూ నిద్రలేపటం నీళ్ళుపొయ్యటం అన్నంపెట్టి బడికి పంపటం కథలుచెప్పి నిద్ర పుచ్చటం-అమ్మ చేసే పనులన్నీ అత్తయ్యేచేసేది కానీ ఏదో తేడా-అమ్మలా అత్తయ్య పాటలు పాడలేకపోయేది ఎంత గారంగా చూసినా ఏదో తేడా కన్పించేది

"అమ్మ నిజంగా చచ్చిపోయిందా అత్తయ్యా. ఆ ఆఖిరిరోజు...నాన్న ఇంట్లోలేని సమయంలో-

"ఎవరన్నారూ" ఆశ్చర్యంగా చూసింది.

"నాన్నగారే"

ఏదో అర్థమైనట్లు నిట్టూర్చింది అత్తయ్య.

"మీ అమ్మకి మనం అక్కర్లేదుట నాన్నా-అందుకే దూరంగా వెళ్ళిపోయింది!

"అంటే దేముడిదగ్గిరకా"

"అవును-ఆవిడ నమ్మిన దేవుడిదగ్గరకి"

"మరెప్పుడూ రాదా"

తల అడ్డంగా వూపింది అత్తయ్య-

ఎందుకో ఒక్కసారి ఏడ్పొచ్చేసింది పెద్దగా-అత్తయ్యే వూరుకోబెట్టి తన ఒడిలో పడుకోబెట్టుకుంది.

మరో నాలుగురోజులనాడు ఆటలమధ్య ఆనందు అడిగాడు

"మీ అమ్మ సంగీతం మాష్టారితో వెళ్ళిపోయిందటగా-ఇంకా రాలేదా" అని.

"ఎవరన్నారు నీతో"

"మా అమ్మ పిన్నితో చెబుతూంటే విన్నా"

అంటే... అమ్మ నిజంగా చచ్చిపోలేదా? మరి తనవొదలి ఎందుకెళ్ళిపోయినట్లు?

అమ్మపై చెప్పలేనంత కోపమొచ్చింది-ఒకవేళ వచ్చినా మాట్లాడకూడదని అనుకున్నాడు నాన్నా. అత్తయ్యా యిద్దరూ తనతో అబద్ధమే చెప్పారన్నమాట! ఏ పరిస్థితుల్లోనూ అబద్ధం మాత్రం చెప్పకూడదనేది అమ్మ- అటువంటి అమ్మ తనవొదలిపెట్టి ఎందుకెళ్ళినట్లు? అందులోనూ తనతో చెప్పకుండా మరీ-

ఆ రాత్రి అమ్మని తల్చుకుని ఏడ్చాడు కానీ అత్తయ్యని మాత్రం యీ విషయం అడగలేకపోయాడు ఆ రాత్రి జ్వరం వచ్చింది మర్నాడు బడికి వెళ్ళవద్దంది అత్తయ్య రోజంతా మంచంమీదే సాయంకాలం అవుతుంటే మెలకువ వచ్చింది. కిటికీలోంచి చూస్తే జామిచెట్టుమీద చిలకలు కిచకిచలాడుతున్నాయి ఎంత బాగున్నాయో వాటినిచూస్తూ అమ్మ గురించి ఆలోచిస్తూ పడుకుని వున్నాడు

లోపల్నుంచి ఏవో మాటలు వినిపిస్తున్నాయి బాగా అర్థంఅవటంలేదు


"నిక్షేపంలాంటి భర్తనీ ముత్యంలాంటి బిడ్డనీ వదులుకోడానికి ప్రాణమెట్లా వొప్పిందో..." ఎవరిదో గొంతు-

"ఏరికోరి చేసుకున్నాంకదామరి! మా వంశానికే మచ్చతెచ్చిపెట్టింది- అసలు అదిఅలా ఐరి తెగించటానికి వీడే కారణం- ఆడింది ఆట పాడిందిపాటగా చేశాడు పాతికేళ్ళు పైబడ్డదానికి సంగీతం చట్టబండలూ ఎందుకూ చెప్పు వాడలా దేశం, స్వరాజ్యం అని ఊళ్ళుపట్టుకు తిరగటం, ఇదిలా సంగీతంలోశృతికలిపేసింది పిల్లాడిముఖం చూసైనా దాని మనసుకరగలేదు అహంకారంకాక మరేమిటి? కామం కళ్ళుకప్పుతుంది" అత్తయ్య అంటోంది.

వారి సంభాషణ ఎవరి గురించో అర్థమైంది. తండ్రిని తననూ అన్యాయంచేసి వెళ్ళిన తల్లిపై ద్వేషం. కోపం. తనలో అంకురించాయి! చందమామని మబ్బులుకమ్మినట్లు ఆ లేతవయసులో అల్లకల్లోలమైన మనసుతో- ఎన్నేళ్ళో ఎన్నేళ్ళో! అప్పుడప్పుడు ఆ మబ్బులు విడిపోయేవి. అమ్మ జ్ఞాపకాలు దొంతర్లు దొంతర్లుగా అనుభూతులు చెప్పలేని దుఃఖం. మళ్ళీ కోపం, కసి. నిస్పృహాయత. చిన్నమనసు తట్టుకోలేని సంఘర్షణ! తన లోపల ఒకటే ప్రశ్న. అంతమంచి అమ్మ తనతో చెప్పకుండా ఎంతకీ రాకుండా ఎక్కడికైతేమాత్రం ఎందుకెళ్ళాలి? ప్రశ్న! ప్రశ్న!! కాలమంతా ప్రశ్నే!!!

తను హైస్కూలు చదువుకివచ్చాక ధ్యాసంతా చదువుపైనే నిల్పేవాడు ఇంట్లోవున్నప్పుడు నాన్నగారు తన గురించి ఎక్కువ శ్రద్ధ కనపరిచేవారు. చదువుతోపాటు లోకజ్ఞానం, సభ్యత, సంస్కారం నేర్పేవారు. ఎన్నో విషయాలు ఎందరివో మహా

వ్యాపారం -యం ఐ కిషన్



త్ముల జీవిత చరిత్రలు అన్నీవిడమర్చి వోపిగ్గా చెప్పేవారు

ఆ కాలంలోనే ప్రేమా, చనువూ, గౌరవం తమ మధ్య పుట్టిపెరిగాయి- మధ్య మధ్య తన కోసం అత్తయ్య రావటం ఆమె ఆప్యాయతలో కొన్నిరోజులు కొన్ని పండుగలు కొద్దిగా సంతోషం.

సంక్రాంతిపండుగ నాల్గురోజులుందనగా అత్తయ్య వచ్చింది. ఇల్లంతా సర్దిసూ హడావిడి చేస్తోంది. తనూ అత్తయ్యకిసహాయంచేస్తున్నాడు నాన్నగారి గదిలో మూలగా కొన్ని కాగితాలు ముక్కలుగా చింపి వున్నాయి. అందులో తనని ఆకర్షించింది వొక ఫోటో. రెండు ముక్కలుగా చింపేసి వుంది. ఆత్రంగా రెండింటినీ ఒకదగ్గిర పెట్టిచూశాడు.

తనూ, అమ్మ- రెండేళ్ల వయసున్న తనని ఎత్తుకుంది. ఆ మాతృహృదయంలో ప్రేమలేదని ఎవరనగలరు? ఆ ఫోటోను చాలామార్లేచూశాడు అంతకుముందు టౌంబాయి మామయ్య తీశాడట ఆ ఫొటోని.

ఎందుకోపారేయబుద్ధికాలేదు. రెండుముక్కల్నీ కలిపి ఒక కాగితంమీద అంటించాడు. ఫోటో మనిషి రూపాన్నేకాదు ఆనాటి జ్ఞాపకాలను కూడా భద్రపరుస్తుంది కాబోలు!

"చందమామరావే జాబిల్లిరావె..." ఆ పాట అమ్మ ఎంత బాగా పాడేది! పాడుతూ అమ్మ వీణవాయిస్తుంటే అచ్చం సరస్వతీదేవిలానేవుండేది. అమ్మ తనని చదివించేది, తను చదివి ఎన్నెన్నో కథలు చెప్పేది.

అవి వినుగనిపిస్తే మళ్లీ పాటలు, ఆటలు ఎప్పటికప్పుడు ముద్దుమురిపాలే తనూ అమ్మా. వొకలోకం వొకరాగం వొకభావం ఎప్పుడైనా తను అడిగేవాడు 'నాన్నగారింకా రాలేదేమమ్మా' అని.

"మీనాన్నగారు చాలా గొప్ప ఆయనకదా! ఇంగ్లీషువాళ్లతో పోట్లాడి దేశానికి స్వాతంత్ర్యం తేవాలికదా. ఎన్ని పనులో ఎన్ని కష్టాలో" అని చెప్పేది. తన తండ్రి గొప్ప వ్యక్తని తనలో పాదులునాటిన తల్లి తనకు అందకుండాపోయిన చందమామ ఎన్ని రాత్రులు ఆ చందమామని చూస్తూ విలపించాడో అప్పై ఎంత కఠినంగా ఆ జ్ఞాపకాల్ని చెరిపేసుకున్నాడో! వొక్కసారి కని పెంచమ్మా అని ఎలుగెత్తి పిలవాలనే వ్రైరితపనని దిగమింగాడో బాల్యమంతా మూగబాధతోనే ముగిసింది.

పక్కమీంచి లేచి లైటు వేశారు భరద్వాజగారు. పెట్టెతెరిచి పాతడైరీ బయటకుతీసి మొదటి పేజీలోని ఫోటోవంక చూశారు యిన్నేళ్ళలోనూ ఎన్నిమార్లు చూసివుంటారో! పాతబడి ఎరుపు రంగులోకి వచ్చేసింది

చందమామలా గుండ్రని ముఖం పెద్ద పెద్ద కళ్ళు. ఆ కళ్ళలో గొప్పకాంతి...తదేకంగాచూసి ఫోటోని యథాస్థానంలో పెట్టేసి ఆ డైరీ మధ్య పేజీలలో భద్రపరచిన కవరును బైటకుతీశారు

నలభై యేళ్ళనాటి కవరది ఒక నగ్న సత్యాన్ని తనకూ లోకానికీ తెలియనీకుండా తనలో దాచుకుంది. కవరులోంచి లోపలి కాగితాలు బైటకి తీశారు కాగితాలు పాతబడినా వాటిలోని రాత వొక వ్యక్తిత్వపు గొప్పదనాన్ని, విధి రాతల విన్యాసాన్ని మహోన్నతుల జీవితాల్లోని శాపాల్ని కలిపి కూర్చిన మాలలా వుంది.

అందమైన అక్షరాల వెనుక అగాధమైన జీవిత విలువలు దాగున్నాయి.

ఎన్నిమార్లు చదివినా ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలను రేకెత్తించేదిగానే ఉందావుత్తరం.

మ॥రా॥శ్రీ॥ శ్రీవారికి

మిమ్మల్నిలా సంబోధించి మరి మళ్లీ మళ్ళీ విసిగించను. నా వైపుగా న్యాయం ఆలోచించమనీ బాధించను ఎందుకంటే మీరు అన్నీ తెలిసిన వివేకవంతులూ; పదిమందికి చెప్పగల ప్రజ్ఞావంతులూ గనుక. ఇంక నేనా! అతి సామాన్యురాల్ని.

జీవితంలో అదృష్టం వుప్పొంగి మీ రూపంగా నన్ను వరించింది. మళ్లీ యిన్నేళ్ళ నా కమ్మని కాపురాన్ని కూలదోసింది విధేనను కోనా? నిజంగా నిన్నటివరకూ యీ యశోద రంత అదృష్టవంతురాలు మరిలేదు

గతంలోకి వెడితే అ[illegible] సుదురాని భూతులే! ఎలా ఆపను, ఈ సముద్రఘోషను, ఆలోచనల అలలను గతమేకాని భవిష్యత్తులే లేనైన నేను, పద్నాలుగేళ్ళ మన సాహచర్యానికి మొదటి ఘట్టమైన ఆ రోజుని మననం చేసుకుంటూ అక్షర రూపంగా మీతో పంచుకుంటున్నా

సహాయం

—జయబాబు






## అగరా!

క్లబ్ దగ్గర జనం గుంపుగా పోగయ్యారు. ఇద్దరు పోట్లాడుకుంటున్నారు.

"ఒరెయ్ నన్ను దెబ్బతో కొట్టకపోతే నా పేరు జగ్గడే కాదు" అంటూ ఒక బూటు తీసుకుని రెండో వాడి మీద కొట్టాడు.

మరో బూటు తీసుకుని రెండోవాడు కలియబడ్డాడు

అకస్మాతుగా ఒకడు పరుగు పెట్టాడు.

"ఆగరా రాస్కెల్, ఎక్కడికి పోతావు..." రెండో వాడు వాడి వెంటబడ్డాడు.

అలా వాళ్ళు రెండు మూడు వీధులు పరుగెత్తిపోయి జనం లేని చోట చేరారు ఇద్దరూ ఆగిపోయి నవ్వుకున్నారు. ఆ బూట్ల ఖరీదు యాభై రూపాయలైనా చేసుందని సంతోషించారు.

-పి.ఆర్. బద్దిగం (కరీంనగర్)

(పోటి దొంగలా సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)



## సుఖపళ్ళేవు?

గజదొంగ గంగన్న వృత్తి విషయంలో మహా నిక్కచ్చిగా వుంటాడు ఆతని కూతురికి పెళ్ళి చూపులు-అంతా అయ్యాక పెళ్ళి కొడుకును రెండు ప్రశ్నలు వేశాడు.

"మీరే బ్లేడు వాడుతారు?

"అవ్వే ..షాపులో నేనండి..." సిగ్గుపడ్డాడు కుర్రాడు

"పల్లెటూరి వాళ్ళు డబ్బెక్కడ పెడతారో తెలుసా?"

"తెలీదండి..."

"కారదా!" పెద్దగా అరిచాడు. నువ్వు లోపలకెళ్లు. ఈడితో సుఖపడలేవు..."

-చిన్ని రాజమండ్రి

(పోటీ (దొంగ)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

గుర్తేనా? ఆ రోజు పదిమంది పెద్దల సమక్షంలో మన పెండ్లి చూపులు. అప్పుడు మీ అమ్మగారడిగారు "పాట పాడి వీణ వాయించగలదా అమ్మాయి" అని.

"తొలి నే జేసిన పూజాఫలమూ" త్యాగరాజ కీర్తన పాడి హిందోళ వాయించాను ఆ పాటకు భావార్థాన్ని గ్రహించేవయసు పరిణతిరాని పన్నెండేళ్ళ దాన్ని అందరూ గడుసుదానివే అని నవ్వేరు ఎంత సిగ్గుపడిపోయానో మీకు గుర్తుందా? ఎప్పుడూ మీకు తీరికైనప్పుడల్లా నా చేత ఆ పాట పాడించుకొని మురిసిపోయేవారు మీరు.

నా పూర్వజన్మసుకృతాలు ఫలించి నా సంగీత విద్యకు సార్థకత లభించింది మీ సన్నిధిలోనే. నన్ను ప్రోత్సహిస్తూ యింకా బాగా రాణించాలని మీరే స్వయంగా మేష్టార్ని కూడా నియమించారు. నియమ నిబంధనలతో పెరిగిన నేను, స్వతంత్ర భావాలు, అవకాశంగల గొప్ప కుటుంబంలో కోడలుగా రావటం, మీ ప్రేమానురాగాన్ని అమితంగా పొందటం, తల్లినవటం, నా స్త్రీత్వానికే నిండుతనాన్నిచ్చాయి. కాని అప్పుడప్పుడు నన్ను బాధించి అమితమైన భయానికి గురిచేసేది మీ ఎడబాటు స్వరాజ్యంకోసం. మీ కార్యదీక్ష పట్టుదల ఎనలేనివని తెల్సినా మీరు తిన్న లాఠీదెబ్బలు అనుభవించిన జైలుజీవితం మీ ఆరోగ్యం, నన్ను ఎంతో కృంగదీసేవి! ఆ మీ జీవితలక్ష్యంముందు ఏ బంధాలు గొప్పవికావు!

ఒకరోజు మీరన్నారు మనం భార్యాభర్తలమైన స్నేహితులమనీ మీ లక్ష్యానికి సహకారం కావాలని అంటికన్నానా అని పొంగిపోయా నా సర్వ ఆశలూ-ఆకాంక్షలూ మీరూ చిన్నారి భారతీ!

ఆపైనన్నూరడించి సేదతీర్చే సంగీతసాధన అదే నా జీవితాన్ని మలుపు తిప్పింది.

ఉన్నత సంస్కారంగల మా ష్టారి శిష్యరికంలో సంగీతమేకాదు సాహిత్యమూ పురాణమూ ఎన్నో విషయాలపై ఆశక్తి పెంచుకున్నాను

కాలాన్ని సద్వినియోగపర్చుకున్నాననుకున్నాను కానీ కారుమేఘాలు నా చుట్టూ అలుముకున్నాయని గ్రహించలేదు. సృష్టిలో ఏ స్త్రీకి జరగరాని మహా అవమానం జరిగింది నాకు నా స్వాభిమానాన్ని, సౌశీల్యాన్ని శంకించే సంఘటనే జరిగింది అసలు విషయం మీకు తెలిపే అవకాశమే లేకుండా పోయింది. అందుకే యీ ఆర్తి! మీ రొక్కరూ విశ్వసిస్తే ప్రపంచం యేమనుకున్నా ఫర్వాలేదనే నా నమ్మిక నన్ను వెక్కిరించింది.

అయినా ఈ ఆరాటాన్ని యదార్థాన్ని ఈ అక్షర రూపంతో మీకు నివేదించుకుంటున్నాను. ఆ రోజు మాష్టారు సంతోషంతో పొంగిపోతూ వచ్చారు కారణం ఆయన గురువుగారైన ప్రఖ్యాత వైణిక విద్వాంసులూ, శతవృద్ధులూ, అయిన గౌరిపతి శాస్త్రిగారిని సంగీత పరిషత్తు ఘనంగా సన్మానించబోతోంది.

అది జరిగే గ్రామం మనవూరికి నాలుగుమైళ్ళ దూరంలోనే ఆ ఆనందంలో పాలుపంచుకోవటానికి మా ష్టారు వెళ్ళే ప్రయత్నంలో వున్నారు. ఆయన సంతోషం చూస్తె నాకూ వార్ని చూచి వారి గానం వినాలనీ, ఆ సన్మాన సభకి వెళ్లాలనీ ఉబలాటం కలిగింది. అంతకుముందే వారి గానం గురించి మాష్టారిద్వారా వినివున్నానేమో, మరింత కుతూహలం పెరిగింది.


మీరు అప్పటికే వారం రోజులుగా ఇంట్లో లేరు. కాంగ్రేసు సభలకి గుంటూరు వెళ్ళి యింకా రాలేదు.

అత్తయ్యా మామయ్యగార్లు వూర్లోనే వుంటే నాకీ సమస్య వుండేది కాదేమో. ఇంక ఇంట్లో పెద్ద దిక్కుగా వున్నది మీ మేనత్తగారు. ఆమెని అనుమతి అడిగాను నీ భర్తా అత్తామామా వూళ్ళో లేనప్పుడు పరాయి మగవాడితో సభలకీ, సమావేశాలకీ వెళ్ళటం ఏం మరియాద అన్నారావిడ, ఆ విషయంలో ఆమెని ఒప్పించలేకపోయాను. ఎంత బ్రతిమాలినా ఆమె పట్టు విడవలేదు. నాలోనూ అసహనం ఉత్సుకతకల్సి వివేకం లేకుండా చేశాయి. మొండిగానే నేనూ ప్రయాణమైపోయాను.

ఆనాటి సంగీత విభావరిలో-సన్మాన సందర్భంలో-కవితారమ్యతలో, సరస్వతీదేవి సాక్షాత్కారంలో-నిజంగా నేనెంత పులకించిపోయానో! ఆ వయసులో కూడా ఆగానం, వీణావాదన అలుపు సొలుపూ తెలీని ఆనంద పారవశ్యం, ఆయనలో

చర్య

-యం.బి కిషన్



చూచి తరించాను మీ తరపున శాస్త్రిగారికి నూట పదహార్లు పట్టుబట్టలూ సమర్పించాను

అప్పుడు అక్కడికి అనుకోకుండా మీ మిత్రులు రాయణీయంగారు కుటుంబంతో కలిసి వచ్చారు ఆ పూట వారింట వుండమని బలవంత పెట్టేరు కాదనలేకపోయాను.

మర్నాడు మాష్టారుగారూ, గురువుగారూ రాజమండ్రిలో జరగబోయే మరోసభకి బయలుదేరారు రాయణీయంగారు నా ప్రయాణానికి యేర్పాటు చేశారు ఇంటిల్లపాదీ వీడ్కోలు చెపుతున్నారు ఇంకా నేను బండి ఎక్కనే లేదు

దూరంగా ఆకాశంలో నల్లని మేఘాలు సుడిగాలి హఠాత్తుగా వాతావరణం బీభత్సమయింది. నా జీవితంలాగే—గాలివానా. ప్రయాణం మానక తప్పలేదు

రెండు రోజుల తర్వాతనే వచ్చాను ఇంటికి. అప్పటికి మీరు ఇంట్లో వున్నారు ఇల్లంతా కొత్తగా నిశ్శబ్దంగా. ప్రాణాలు కొరుక్కుతినే ప్రశాంతతో నిండివుంది. మీరు ఒక్క మాటైనా మాట్లాడలేదు. మీ మౌనం, ఆ చూపు, నను దహించివేశాయి. నాకేవో కొత్త సత్యాలు బోధపడినట్లయింది. మీరెక్కడికో వెళ్ళిపోయారా రాత్రి. నన్ను పుట్టింటికి పంపే యేర్పాట్లే జరుగుతున్నాయని గ్రహించాను. అవ్వగారూ వారి అబ్బాయి చెప్పేరు. అది మీ నిర్ణయమని, విన్న నే స్థాణువే అయ్యాను. జరగబోయే అవమానం వూహించుకుంటే భూమిలో కూరుకు పోవాలనిపించింది.

పైగా భరతుని నా ప్రాణంలో ప్రాణాన్ని విడిచి బహిష్కరించబడుతున్నా-ప్రపంచానికి నా ముఖం ఎలా చూపను. యీ నింద నెలా భరించగలను?

అయ్యో యిది కలకాదు జీవితం-యీ క్షణంలో ఎంత కుమిలానో అంత ఎదిగాను. నేనూ ఒక నిర్ణయానికి వచ్చేశాను నా అనేవాళ్ళెవరికీ కనుపించనంత దూరానికి వెళ్ళిపోదామని చనిపోయేందుకు మాత్రం కాదు నాకున్న కొద్ది చదువూ సంగీతం సార్థకత చెప్పుకొని నేను నేనుగా మిగిలి జీవితమిచ్చే అన్ని అనుభవాల్నీ స్వీకరించేదుకు ఏనాటికైనా మిమ్మల్ని నా బిడ్డని తిరిగి కలుస్తానని చిగురంత ఆశతో—పిచ్చి నమ్మకంతో—శలవు కోరుతూ మీ ప్రియపత్ని యశోధర"

ఉత్తరం చదవటం పూర్తయింది కన్నులు మసకబారాయి భరద్వాజగార్కి ఆయనలో మళ్ళీ పశ్చాత్తాపం భావోద్రేకం ఉప్పొంగాయి యిటువంటి తల్లినా, తనను చూడాలని వుందని కబురంపితే నిరాకరించాడు తను ఆ ఆఖరి క్షణాల్లో ఆ మాతృ హృదయం ఎంత తపించిపోయిందో! ఎంత కఠినాత్ముడు తను అయ్యో పవిత్రతల్లీ నేనున్నానమ్మా నిను అని అక్కున చేర్చుకుని ఆదరించలేని తన చదువూ సంస్కారం లోకజ్ఞానం ఎందుకు తగలెయ్యనా. ఎంత సంపాదిస్తేనేం ఎన్ని దేశాలు తిరిగితేనేం. ఎవరెవరిచేతో పూజ్యుడని కొనియాడబడితేనేం. కడుపు చించుకు పుట్టి ఆ తల్లి మనసు తెలుసుకోవాలనే తపన



## ఫోటో

"మీరెవరో చాల మంచివారులా వున్నారు. హాల్లో సినిమా కూడా మానేసి నన్నే చూస్తున్నారు ఇపుడు కూడా నా వెంట వస్తున్నారు మీ ఫోటో ఒకటి వుంటే ఇస్తారా?" అడిగింది సుందరి, సుబ్బారావుని

"ఫోటోనా, అలాగే తప్పకుండా. ఎందుకు" అడిగాడు సుబ్బారావు

"ఏం లేదు, మా పిల్లలు అల్లరిచేసినపుడు అది చూపించటానికి" అంది సుందరి.

-సుతిశ్రీ (నిడుప్రోలు)

కలిగనప్పుడు అయ్యో నేనెంత మూర్ఖుణ్ణా! అనే బాధాతరంగం ఆయన్ని చుట్టుముట్టింది కొంచెం సేపటికి తనకుతానే సమాధానపడి తెప్పరిల్లారు. మనసు కొంత తేలికైంది...

ఆకాశంలో తెల్లని మేఘాలు దూదిపింజల్లా చెల్లాచెదురవుతున్నాయి తూరుపు వాకిలి బంగారు కాంతులీనుతూ బాలభగవానుని బహూకరించబోతోంది ప్రకృతంతా హాయిగా వుంది- కాఠిన్యం పశ్చాత్తాపంతో క్షాళితమై. తిమిరం వెలుగులో కరిగి నిర్మలమైన-కొత్త కాంతిని నింపే అపూర్వ సమయం...

ఇంట్లో మంగళవాద్యాలు మ్రోగా యీ మంత్రాలు వినిపిస్తున్నాయి బాలసారె పీటలపై కొడుకూ కోడలూ కూర్చున్నారు చుట్టాలూ, స్నేహితులూ కోలాహలంగా వుంది. అయ్యా తమరు పాపాయికి ఏ పేరు పెట్టబోతున్నారో చెప్పి యిందులో రాయండి అంటున్నాడు పురోహితుడు గౌతమ్ తలెత్తి చిరునవ్వుతో తండ్రి వంక చూచి శ్రీ యశోధర అన్నాడు అందరికీ విన్పించేలా...

నల్లని మబ్బులు లేని నిర్మలాకాశం ఆ మధ్య నిండుగా గుండ్రని చందమామ తన వొళ్ళో లేత బుగ్గల పసితల్లి! యిన్నేళ్ళకి తనని మళ్ళీ కరుణించిన తన కన్నతల్లి! భరద్వాజగారి మనసు ఆనంద తరంగమైంది మునుపెన్నడూ ఎరుగని అనుభూతితో వివశమైంది. ఆ అందని చందమామ తన వొళ్ళో వాలినందుకు తన జన్మ ధన్యమైందని మనసు స్వాస్థత పొందింది తాతగారి వొళ్ళో హాయిగా నిద్రిస్తున్న చిన్ని యశోధర పెదవిపై చిరునవ్వొకటి మెరిసింది

కాంప్లిమెంటరీ — యం ఐ కిషన్

